ఐక్య పోరాటాలకు పిలుపు

డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు ప్రారంభం

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

నిరుద్యోగుల సమస్యలపై ఐక్య పోరాటాలు చేస్తామని డివైఎఫ్ఐ నాయకులు పేర్కొన్నార. నగరంలో డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా నగరంలో ఆదివారం నగర నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో చేపట్టారు. ముందుగా బాలాజీనగర్ ప్రాంతంలోని సిపిఎం జిల్లా కార్యాలయం సెంటర్ లో డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.నరసింహా మాట్లాడుతూ యువతీ యువకుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఏకైక యువజన సంఘం డివైఎఫ్ఐ అన్నారు. నగరంలోని యువతీ యువకులందరూ డివైఎఫ్ఐ సభ్యత నమోదు చేసుకొవాలని, సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ముఖ్యంగా స్థానిక సమస్యల మీద నిరుద్యోగ సమస్య మీద యువతని కదిలించి పెద్ద ఎత్తున కార్యక్రమాలు డివైఎఫ్ఐ సంఘం చేస్తుందన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే కాకుండా కరోనా లాంటి విపత్కర పరిస్థితుల భయపడకుండా పేదలందరికీ ఉచిత రేషను కూరగాయలు శానిటైజర్లు మాస్కులు భోజనాలు వంటివి అన్ని డివిజన్లో పెద్ద ఎత్తున పంపిణీ చేసే సేవా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తుందన్నారు. నిరుద్యోగులకు అండగా ఉండి ప్రభుత్వం నుండి రావాల్సిన నోటిఫికేషన్ కోసం జాబ్ కారణాల కోసం ప్రైవేటు కన్నా వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు డివైఎఫ్ఐ నిర్వహిస్తుందన్నారు. రానున్న కాలంలో కూడా ఎలాంటి విపత్తులను ఎదుర్కొని స్థానిక సమస్యల పైన ముఖ్యంగా యువతీ యువకులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను పరిష్కార దిశగా పెద్ద ఎత్తున యువతను సమకరించి పోరాటాలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమం నగర నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో ఆయా ప్రాంత అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'సిపిఎస్'ను రద్దు చేయాల్సిందే..!

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రానికి ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తు పాదయాత్ర చేస్తున్న సమయంలో తాను అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానం అమలు చేస్తామంటూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చేసిన హామీని తక్షణమే అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చలపతిశర్మ అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎస్ విధానం అమలు చేయడం వల్ల కార్పోరేట్ సంస్థలకు లాభాలు చేకూరుతాయే తప్ప ఉద్యోగులకు, ఉపాధ్యాయులకుల ఎటువంటి లాభం లేదన్నారు. జిపిఎస్ విధానం సిపిఎస్ విధానానికి ప్రత్యామ్నాయం కాదన్నారు. సిపిఎస్, జిపిఎస్ రెండూ ఉద్యోగ, ఉపాధ్యాయ ఆర్థిక దోపిడీకి ఉపయోగపడతాయన్నారు. ఓపిఎస్ విధానం తిరిగి ప్రారంభిం చాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా హక్కులు కాపాడుకోవాలంటే పిడిఎఫ్, యుటిఎఫ్, ఎస్టియు ప్రజాసంఘాలు బలపరిచిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ అభ్యర్థి పి.బాబురెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎంఎల్‌సిలుగా గెలిపించు కోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఉద్యమ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా ప్రజాతంత్ర హక్కులను కాపాడుకోవడం సాద్యమౌ తుందన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జివి చలపతి శర్మ, వి.వి.శేషులు మాట్లాడుతూ పాఠశాలలను విలీనం చేసే ప్రక్రియ నిలుపుదల చేయాలన్నారు. పరిసర్దుబాటు పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రక్రియలో ఉన్న అసంబంధాలను సవరించాలని కోరారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పి.బాబురెడ్డి, గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సిన మీగడ వెంకటేశ్వర్లు రెడ్డి, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎంసి అచ్చెయ్య, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు, ఆడిట్ కమిటీ సభ్యులు, ఎఫ్‌డబ్ల్యూఎస్ డైరెక్టర్లు, మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

మెగా జాబ్ మేళా

230 మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు

స్థానిక టిఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఉద్యోగమైనా అంకితభావంతో, సేవా దక్షతతో చేసినప్పుడే జీవితంలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. ఉద్యోగం చిన్నదా, పెద్దదా, అనే తారతమ్యం లేకుండా అప్పగించిన బాధ్యతలను, క్రమశిక్షణతో ప్రణాళిక యుతంగా నిర్వహించినప్పుడే, ఉద్యోగ ధర్మం సార్థకం అవుతుందని ఆయన విద్యార్థులకు సూచించారు. జాబ్ మేళాకు 464 మంది హాజరు కాగా 230 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వివిధ కంపెనీలకు ఎంపికైన వారిలో కేవలం ఐటి కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరైన వారికి మాత్రం రెండు మూడు రోజుల్లో ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామన్నారు. టిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ రవికుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్లో ఎంఎల్ఎ పరిశీలన



ప్రజాశక్తి -కందుకూరు కందుకూరు టిఆర్ఆర్ కళాశాల బాలికల హాస్టల్‌ను ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. హాస్టల్లో విద్యార్థుల సమస్యలు ఎంఎల్ఎ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని సూచించారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తేవాలని సూచించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న యుటిఎఫ్ నేత ఎం రమేష్

ప్రజాశక్తి -గుడ్లూరు :ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ నేతలు పేర్కొన్నారు. మండల యుటిఎఫ్ మహాసభ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడ్లూరులో ఆదివారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒ .చంద్రమౌళేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు జి.మధు, జి.సతీష్, జన విజ్ఞాన వేదిక డివిజన్ బాధ్యులు టివిబి .కృష్ణకుమార్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు వివిధ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు పి.రామ్మోహన్, టి.శ్రీనివాసులు, జడ్పిహెచ్ఎస్ ఎస్.కె సలీంబాషా పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా మక్కెన రమేష్, గౌరవాధ్యక్షులుగా పి మనో హరం అధ్యక్షులుగా ఎస్ సూర్య నారా యణ, అసోసియేషన్ అధ్యక్షులుగా వైమా ల్యాద్రి ,ఎస్ ప్రసన్నకుమారి, కోశాధికారిగా పి శ్రీనివాసులు రెడ్డి ,ఎంపిక కాగా సభ్యులుగా ఎం రాధా ,తీపి మాలకొండయ్య, కుమా రస్వామి, టి ఈశ్వర్ రెడ్డి, కె కిషోర్ కుమార్ ,ఎమ్మెస్ ప్రసాద్, కె [illegible] బాషా, [illegible] ,ఎల్ రాజేంద్రప్రసాద్ ,పోతులూరి ఎన్నికయ్యారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. పలు తీర్మానాలు చేశారు. పిడిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కిలారి వెంకటేశ్వర్లు సూచించారు. గుడ్లూరు ఉన్నత పాఠశాలలో అధ్యక్షులు శ్రీనివాసులు నూతన కౌన్సిల్ సభలో ఆయనతోపాటు ఎంఇఒ చంద్రమౌళేశ్వర రావు,జనవిజ్ఞాన వేదిక ఎస్ కె సలీం బాషా, చినలాటవరపు హెచ్‌ఎం శ్రీనివాసులు ,గుడ్లూరు హెచ్‌ఎం రామ్మోహన్ ,ఎం కోటేశ్వరరావు, జనవిజ్ఞాన వేదిక డివిజన్ నాయకులు కష్ణ కుమార్ , యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి మధు పాల్గొని మాట్లాడారు.

ముమ్మరంగా పొగాకు 'అల్లకం' పనులు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలో పొగాకు 'అల్లకం' పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మండ లంలో అత్యధికంగా మెట్ట ప్రాంతం కావ డంతో పొగాకు పంటను అధికంగా పండి స్తుంటారు. వలేటి వారిపాలెం, పోలినేనిపాలెం, నలదలపూరు, కలవళ్ల, నేకునాంపురం, పోలినేని చెరువు, అమ్మపాలెం, అంకభూ పాలపురం, లింగపాలెం తదితర గ్రామాలకు చెందిన రైతులు అధికసంఖ్యలో పొగాకును పండిస్తుంటారు. రబీ సీజన్‌లో పొగాకు పంట సాధారణ విస్తీర్ణం 2,084 హెక్టార్లు కాగా ఇటీవల తుఫాన్ ప్రభావంతో మండలంలోని పలుచోట్ల పొగాకు పంట దెబ్బతింది. దీంతో రైతులు తిరిగి పంటను సాగు చేపట్టాల్సి వచ్చింది. ప్రస్తుతం 996 హెక్టార్లలో పంట సాగవుతున్నట్లు వ్యవసాయ శాఖ నివేదికలు తెలుపు తున్నాయి. పొగాకు బ్యారన్లను రైతులు సిద్ధం చేసుకున్నారు. వలేటివారిపాలెం వైపు అల్లకం పనులు ముమ్మరంగా సాగుతు న్నాయి. మరికొన్నిచోట్ల ఇంకా పంట కోతకు రాలేదు. వ్యవసాయ సీజన్ కావడంతో వ్యవసాయ కూలీలకు సైతం చేతినిండా పని దొరుకుతుంది. పొగాకు బ్యారన్ల సీజన్ పూర్తయ్యేంత వరకు సుదూర ప్రాంతాల నుంచి కూలీలను సైతం ఇక్కడి రైతులు మాట్లాడుకొని తీసుకొస్తుంటారు. పొగాకు బోర్డు అధికారులు సైతం రైతులకు పలు సూచనలు చేస్తున్నారు.

అల్లకం పనిలో నిమగ్నమైన కూలీలు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు మారుబోయిన రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో మండలం సాలిపేట సెంటర్లో నూతనంగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేశారు. పచ్చా మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను నియంత్రించాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, మండల కమిటీ సభ్యురాలు కాల్తిరెడ్డి రమణమ్మ మాట్లాడారు. జిఒ నెం.1కి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం 15 మందితో నూతన కమిటీ చేశారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్. కోటేశ్వరరావు, ఎస్. రమేష్ ట్రెజరర్ గా టి. మణి, సహాయ కార్యదర్శిగా పీ. బాలకష్ణ, ఉపాధ్యక్షులుగా లక్ష్మయ్య గౌరవాధ్యక్షుడు గా మధు ఎన్నికయ్యారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -పొదలకూరు : ఈనెల 31వ తేదీన పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచితిరుమలకు మహాపాదయాత్ర జరుగుతుందని ఈ మహా పాదయాత్రలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ చైర్మన్ బోయిళ్ళ మాలకొండ రెడ్డి , కమిటీ సభ్యులకు కోరారు. పాదయాత్రలో వెళ్లాలనుకునే వారు 94900797332లి నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని పోకూరు ప్రధాన సెంటరులో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పోకూరు గ్రామానికి చెందిన ఒకరికి కాలు విరిగింది. తీవ్ర గాయాలయ్యాయి. వలేటివారిపాలెం వైపు నుండి కందుకూరుకు గేదెల లోడుతో ఎపి27టిజడ్, 3220 నెంబరు గల ఆటో వెళ్తుంది. అదే సమయంలో పోకూరుకు చెందిన వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో స్పీడుగా వెళ్తున్న ఆటో ద్విచక్రవాహనదారుడికి ఎదురుగా బలంగా తగలడంతో, వాహనచోదకుడికి తీవ్ర గాయాలయ్యాయి. సమీపంలోనే ఉన్న ఆర్ఎంపి వైద్యుని వద్ద వైద్యం చేయించారు. మెరుగైన వైద్యం కోసం కందుకూరులోని ప్రైవేటు వైద్యశాలకు స్థానికులు తరలించారు. కాగా ఆటోకు, ద్విచక్రవాహనం అడ్డుగా పెట్టడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ విషయమై వివిపాలెం ఎస్ఐ సుదర్శన్‌కు సమాచారం అందించారు. అయినా పోలీసులు స్పందించలేదు.

ఐఎఫ్‌సి ఫౌండేషన్ సేవలు

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదల కోసం కందుకూరు ఊరిబయట నిస్సహా యలులైన 50 మంది వద్దులు, వికలాం గులను గుర్తించి వారికి ఆదివారం భోజన ప్యాకెట్లు అందజేశారు. పిల్లలకి స్వీట్స్ అందజేశారు. ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతగా పేదలకు సాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ తెలిపారు. ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హాఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ పాల్గొన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు :అంకమ్మ తల్లి ఆలయ పునర్ నిర్మాణం కోసం ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఆదివారం ఆలయ నిర్మాణానికి స్వర్గీయ బొల్లినేని హనుమా యమ్మ జ్ఞాపకార్థంగా భర్త బాలకష్ణ రూ.50,116లు విరాళంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు వై వెంకటరెడ్డికి అందజేశారు.

మహిళల సమస్యలపై చర్చ

ప్రజాశక్తి-నెల్లూరు

జైపూర్ ప్రాంతంలోని దుర్గాపూరాలో ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేది నుంచి నిర్వహిస్తున్న నేషనల్ ఉమెన్ కన్వెన్షన్ కార్యక్రమానికి జిల్లాకు చెందిన రాష్ట్ర మహిళా విభాగం నాయకులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ స్వర్ణలత,జిల్లా ఏపీ యన్ జీ ఓస్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు కరుణమ్మ, జిల్లా మహిళా విభాగం చైర్ పర్సన్ చిన్నమ్మలు మాట్లాడారు. మహిళా సంఘాల బోలపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమానికి మన జిల్లా నుంచి జైపూర్ కు వెళ్లి కన్వెన్షన్ లో పాల్గొనడం జిల్లా ఏపీ యన్ జీ ఓస్ అసోసియేషన్ కు జిల్లా మహిళా ఉద్యోగులకు ఎంతో గర్వకారణం అని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి. పెంచలరావు, నాయుడు. వెంకటస్వామి తెలిపారు.

అటకెక్కిన కాలువ పనులు

-మంత్రి 'కాకాణి'పై 'సోమిరెడ్డి' ఆరోపణలు
-దేగపూడి -బండేపల్లి లింక్ కెనాల్ పరిశీలన

కాలువను పరిశాలిస్తున్న సోమిరెడ్డి

ప్రజాశక్తి -పొదలకూరు

దేగపూడి – బండేపల్లి లింక్ కెనాల్‌ను మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదివారం వెంకటగిరి మాజీ ఎంఎల్ఎ కురుగొండ్ల రామకష్ణ, రైతులతో కలిసి పరిశీలించారు. తొలుత ఆయన సైదాపురం మండలం కట్టుబడిపల్లి వద్ద నుంచి కాలినడకన బయలుదేరి కాలువను పరిశీలిం చారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో జోరుగా పనులు జరిగాయన్నారు. ప్రస్తుతం అటకెక్కాయన్నారు. సోమశిల జలాలు సంగం నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న మనుబోలు మండలానికి రావడంలో అవాంతరాలు ఏర్పడి చివరాయకట్టు రైతులు ఏటా ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. ఆ నేపథ్యంలో తమ ప్రభుత్వ హయాంలో సుమారు 25 వేల ఎకరాల ఆయకట్టు రైతుల కోసం దేగపూడి–బండేపల్లి లింక్ కెనాల్ నిర్మాణం తలపెట్టామన్నారు. సైదాపురం, పొదలకూరు, మనుబోలు, వెంకటాచలం మండలాల్లోని 30 గ్రామాల పరిధిలోని ఉన్న పొలాలు ఈ ప్రాజెక్టు ద్వారా సస్యశామలం అవుతాయని ప్రారంభిం చామన్నారు. అప్పటి సిఎం నారా చంద్రబాబు నాయుడిని ఒప్పించి సోమశిల, కండలేరు ఆయకట్టును కలుపుతూ ప్రత్యేక ఉత్తర్వులు తీసుకొచ్చామన్నారు. దేగపూడి – బండేపల్లి లింక్ కెనాల్ నిర్మాణం, భూసేకరణకు 2018లో రూ.42 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఎకరాకు రూ.7 లక్షలు చెల్లించి రెండు గ్రామాలు మినహా భూసేకరణ పూర్తి చేయించామన్నారు. 11 శాతం లెస్‌తో వైసిపి ఎంఎల్ఎ మేడా మల్లికార్జున రెడ్డి కుటుంబానికి చెందిన కంపెనీయే ప్రాజెక్టు పనుల కాంట్రాక్టు దక్కిం చుకుందన్నారు. కడపకు చెందిన వైసిపి నాయకులు సబ్ వర్క్ తీసుకుని పనులు చేపట్టారన్నారు. 2019లోనే పనులు ప్రారంభమ య్యాయన్నారు. 9.5 కిలోమీటర్లకు గానూ అప్పటి ప్రభుత్వ హయాంలోనే సుమారు 4 కిలోమీటర్ల మేర కాలువ తవ్వారన్నారు. రూ.2.30 కోట్ల విలువైన పనులు పూర్తయిన తర్వాత వైసిపి ప్రభుత్వంలో బిల్లులు పెట్టుకున్నారన్నారు. ఇంజనీరింగ్ అధికారుల ఒత్తిడి మేరకు ఎంఎల్ఎ కాకాణిని కలవగా తనకు 10 శాతం కప్పం కట్టాల్సిందేనని డిమాండ్ చేశారన్నారు. తామూ వైసిపి నాయకులమేనని, 11 శాతం లెస్ తో చేస్తున్న పని అని చెప్పినా జగన్ రెడ్డి మేనమామ రవీంద్రరెడ్డితో, డిప్యూటీ సీఎం అంజాద్ బాషాతో చెప్పించినా కాకాణి వినలేదన్నారు. చివరకు వారు కాకాణి దందాను స్థానిక రైతులకు చెప్పుకుని బాధపడ్డారన్నారు. అనంతరం ఇక్కడి నుంచి తరలివపోయారన్నారు. దీంతో ప్రాజెక్టు పనులు అటకెక్కాయన్నారు. ఇటువంటి మంత్రి ఉన్నందుకు నియోజకవర్గ ప్రజలు బాధపడుతున్నారన్నారు. తాను గెలిచినా, ఓడినా ప్రజలు, రైతుల మధ్యే ఉంటూ వారి కోసం పనిచేస్తున్నానన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటా రన్నారు. ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు రావూరు రాధాకష్ణమ నాయుడు, సైదాపురం మండల టీడీపీ అధ్యక్షుడు మోహన్ కష్ణారెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు గాలి రామకష్ణారెడ్డి, తలచీరు మస్తాన్ బాబు, గుమ్మడి రాజాయాదవ్, పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు పొన్నూరు రామకష్ణయ్య, వర్దినేని మస్తాన్ నాయుడు, నూనె లక్ష్మయ్య, యానాదయ్య నాయుడు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తాం..

సోలార్ ప్యానల్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిని పరిశీలిస్తున్న ప్రకాశం ఇఇఇ విద్యార్థులు

ప్రజాశక్తి -కందుకూరు :సోలార్ వర్క్ షాప్ తమకు ప్రయోగాత్మక విద్యా బోధనగా ఉపయోగ పడిందని, విద్యార్థులు ముక్తకంఠంతో వెల్లడించారని అకడమిక్ ఇన్‌ఛార్జి ఎస్.ఎన్. మీరావలి పేర్కొన్నారు. సోలార్ ప్యానల్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేసి వివిధ రకాలలో ఉత్పత్తి తీరును అంచనా వేయాలని వర్క్ షాప్ ఇన్‌ఛార్జి పురుషోత్తమ్ సూచించారు. ఈ మేరకు విద్యార్థులు ఫీల్డ్‌లో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ప్యానల్స్‌తో విద్యుత్ ఉత్పత్తిని పరిశీలించారు. పరిశుభ్ర పానల్, మట్టి పేరుకున్న ప్యానల్, నీటి తడి ఉన్న ప్యానల్‌తో ఉత్పత్తిని కూడా పరిశీలించారు. విద్యుత్ కొలమానాలతో ఉత్పత్తుల తీరుని అంచనా వేసి నమోదు చేశారు. ఫీల్డ్ పరిశీలన ముగింపు సమయంలో విద్యార్థుల వద్దకు కరస్పా ండెంట్ కంచర్ల రామయ్య, సాంకేతిక డైరెక్టర్ డాక్టర్ కే. విజయ్ శ్రీనివాస్ వెళ్లి సోలార్ పరిశీలన పై వివరాలను సేకరించారు. రెండు మూడు సబ్జెక్టులపై పరిపూర్ణ అవగాహన వర్క్ షాప్ ద్వారా లభించిందని విద్యా ర్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ ఓల్టేజి–వాటేజీ ల బేధం కూడా తెలుసుకున్నామన్నారు. ప్రస్తుతం తాము నేర్చుకున్న పరిజ్ఞానంతో తమ ఇళ్లల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకొని సమీప వినియోగదారులకు మిగులు ఉత్పత్తిని అమ్మి డబ్బు సంపాదించవచ్చని ఆత్మస్థైర్యం లభించిందన్నారు.

వేలాడుతున్న విద్యుత్ తీగలు

విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యంపై విమర్శలు

వేలాడుతున్న విద్యుత్ తీగలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :విద్యుత్ శాఖ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారనేందుకు... ఈ వార్తలోని చిత్రం నిదర్శనంగా నిలుస్తోంది. మండలం లోని శామీరపాలెం (కూనిపాలెం) గ్రామ ఎస్‌సి కాలనీలో విద్యుత్ తీగలు కిందకు వేలాడు తున్నాయి. ప్రజలు నివాసం ఉండే ప్రాంతం లోనే విద్యుత్ స్తంభాల మధ్య ఉన్న తీగలు ఇలా వేలాడుతూ దర్శనమి స్తున్నాయి. ఆ తీగలు కిందకు రాకుండా ఉండేందుకు 'కర్ర'ను కట్టారు. స్థానికంఆ ఉన్న ఓ ఇంటి గోడను ఆధారం చేసుకొని ఆ కర్రను ఏర్పాటు చేసి తీగలను పైకి లేపి ఉంచారు. ప్రజాసమస్యల పరిష్కారానికే గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ఉందని ప్రభుత్వం పదేపదే చెప్తున్నా ఆచరణలో విఫలం అవుతూనే ఉంది. సచివాలయం వెనుక వైపున ఉన్న ఎస్సీకాలనీలో ఈ తీగలు ఉన్నాయి. విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామస్థాయిలో పని చేస్తున్నారో లేదో అర్థంకావడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. తీగలు వేలాడు తుండటంతో రాత్రివేళల్లో భయాందోళనకు గురవుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు. విద్యుత్ అధికారులు సైతం ఫోన్లకు స్పందించడం లేదనే విమర్శలున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు వారి సమస్యల సాధన కోసం ఏకత్రాటిపై నిలవక తలోదారి నడుస్తున్న తరుణంలో నిబద్ధతతో వ్యవహరిస్తున్న సంఘం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ మాత్రమే అని ఏపిజిఈఎ జిల్లా కమిటీ పేర్కొంది. ఆదివారం నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో ఉద్యోగ సంఘాలు 'ఉద్యోగ సమస్యలు.. మార్గదర్శకాలు.. చట్టబద్ధత' అన్న అంశంపై చర్చావేదిక నిర్వహించారు.

సిపిఐ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 54వ డివిజన్ ప్రాంతంలో నూతనంగా సిపిఐ కార్యాలయాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్ ప్రారంభించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, షానవాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న సమస్యల పైన ప్రజల పక్షాన పోరాటం చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండడం కోసం 54 వ డివిజన్ లో సిపిఐ కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, 54వ డివిజన్ సిపిఐ శాఖ కార్యదర్శి సర్దార్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు గౌస్, సబ్ భాష, బాదుల్లా, అల్తాఫ్, సుల్తాన్, మధు, అస్లం పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి -కందుకూరు :గత డిసెంబర్ 28వ తేదీన కందుకూరులో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన మండలంలోని కొండముడుసుపాలెం గ్రామానికి చెందిన కలవకూరి యానాది, ఓగూరు గ్రామానికి చెందిన గడ్డం మధు, పట్టణానికి చెందిన కాకుమాని రాజా, ఈ దముడి రాజేశ్వరి కుటుంబాలను నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దివి శివరాం ఆదివారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి పలువురు దాతలు ప్రకటించిన రూ. 4.00 లక్షల ఆర్థిక సాయాన్ని నేతలు వారికి అందజేశారు. కుటుంబ సభ్యులు నారా చంద్రబాబు నాయుడుకి, దాతలకు, తమకు అన్ని విధాల అండగా నిలిచిన ఇంటూరి నాగేశ్వరరావుకి కతజ్ఞతలు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు జెనీ రమణయ్య, రాజా నాయుడు, మేకల నరేంద్ర రెడ్డి, పెంచల నాయుడు, సాబీర్ ఖాన్ ఉన్నారు.

గుడ్లూరు మండలంలో : డిసెంబర్ 28వ తేదీన కందుకూరులో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన గుడ్లూరు మండలం, అమ్మవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మర్లపాటి చిన్న కొండయ్య కుటుంబానికి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దివి శివరాం ఆదివారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి పలువురు దాతలు ప్రకటించిన 4.00 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని నేతలు వారికి అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఉన్నారు.

ఉలవపాడు :కందుకూరులో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన ఆత్మకూరుకు చెందిన దేవినేని రవీంద్ర, ఉలవపాడు గ్రామములోని వరిగచేను సంగానికి చెందిన యాటగిరి విజయ కుటుంబ సభ్యులను నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దివి శివరాం పరామర్శించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి పలువురు దాతలు ప్రకటించిన 4.00 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని నేతలు వారికి అందజేశారు. ఉలవపాడు మండల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, గ్రామ సర్పంచ్ నాళం గోవిందమ్మ, బెల్లం కష్ణమోహన్, రాములు డి హనుమంతరావు ఉన్నారు.

పూర్తి స్థాయిలో ఆదుకుంటాం : అజీజ్

ప్రజాశక్తి -కందుకూరు :పట్టణంలో చంద్రబాబు నాయుడు సభలో తొక్కిసలాట జరిగి మరణించిన కుటుంబాలకు రూ.26లక్షలు ఆర్థిక సాయం చేయడానికి టిడిపి నిర్ణయించిందని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ఎస్‌కె అబ్దుల్ అజీజ్ చెప్పారు. ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు సభను జయప్రదం చేయడానికి వచ్చిన టిడిపి కుటుంబ సభ్యులు మరణించడం తమకు ఎంతో బాధ కలిగించిందన్నారు. ఆయా కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు నాయుడు రూ.15లక్షలు ఒక్కొక్కరికి అందజేశారన్నారు. మిగిలిన మొత్తం రూ.11లక్షలు టిడిపి నాయకులు ఇవ్వడానికి ముందుకు వచ్చారని చెప్పారు. చనిపోయిన వారితో పాటు గాయపడిన వారికి కూడా కందుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి నాగేశ్వరరావు రూ.5 లక్షల ఇచ్చారని చెప్పారు. ఇప్పటికీ రూ.22.5 లక్ష ఇవ్వడం జరిగిందని ఇంకా రూ.3,50,000 ఇవ్వాలని ఇవ్వడానికి ముందుకు వచ్చిన నాయకులు అందుబాటులో లేనందున ఆ డబ్బులు ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం వారం రోజుల లోపల వారికి చేరుస్తారని తెలిపారు. కందుకూరు టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరావు మాట్లాడుతూ ఆర్థిక సాయం విషయంలో కూడా రాజకీయాలు చేయడం బాధాకరమన్నారు. ఇంకా ఇవ్వాల్సిన డబ్బులు కూడా త్వరలోనే వారికి చేరుస్తామని నాగేశ్వరరావు చెప్పారు. టిడిపి నాయకులు జెనీ రమణయ్య, రాజా నాయుడు, మేకల నరేంద్ర రెడ్డి, పెంచలనాయుడు, సాబీర్ ఖాన్, జలదంకి సుధాకర్, అల్లాబక్షు, సురేంద్ర పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఉన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న టిడిపి నేత అబ్దుల్ అజీజ్

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మర్రిపాడు : జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీలు జనవరి 28, 29 తేదీల్లో నగరంలోని డిఎస్ఆర్ జెడ్‌పి బాయ్స్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ పోటీలలో నందవరం ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన మ్యాథమెటికల్ మోడలింగ్ విభాగంలో పైథాగరస్ సిద్ధాంతం ఉపయోగించి సముద్ర జలాల్లో తిమింగలాలను కాపాడే గణిత నమూనాను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. గణిత ఉపాధ్యాయుడు సరస శ్రీనివాసకుమార్ మార్గదర్శకంలో పదవ తరగతి విద్యార్థినులు అనన్య చరిత, కుసుమ, హిబ్జా, శ్రీలక్ష్మి పోటీల్లో పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ శారదకుమారి, విద్యాలయ పేరెంట్స్ కమిటీ చైర్మన్ చిట్టెం రాధా విద్యార్థులను అభినందించారు.

ప్రజాశక్తి-కొండాపురం : నెల్లూరులో జరిగిన సైన్స్ ఫెయిర్ విభాగంలో కొండాపురం మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి తన ప్రతిభను చాటి మొదటి స్థానంలో నిలిచాడు. ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఖాదర్ బాషా వివరాలను తెలియజేశారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి టి.లక్ష్మీ నరసింహ గణిత శాస్త్ర విభాగానికి సంబంధించి గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు ఎం ఎస్ చంద్ర ప్రసాద్ సూచనల మేరకు ప్రముఖ గణిత శాస్త్రవేత్త బౌదామన్ సిద్ధాంతాన్ని ఉపయోగించి నెల్లూరులో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో రూప్ వేను ప్రదర్శించాడు. ఈ ప్రదర్శన అత్యుత్తమ ప్రదర్శనగా నిలవడంతో విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రామలింగం చేతులమీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడని ఆదివారం ప్రకటనలో ప్రిన్సిపాల్ తెలిపారు. జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

వాహనాలకు చలానాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని 67, 565 జాతీయ రహదారులపై ఇంటర్‌సెక్టర్ వాహనం ద్వారా స్పీడ్ గన్‌తో పరిమితికి మించి వేగంగా వెళుతున్న వాహనాలకు ఎస్ఐ విశ్వనాథ్‌రెడ్డి చలానాలు విధించారు. గ్రామీణ ప్రాంతాల నుండి జాతీయ రహదారులకు అనుసంధానం చేసే గ్రామీణ రహదారులపై 60 కిలోమీటర్ల వేగంతోనే వాహనదారులు ప్రయాణించాలని ఎస్ఐ సూచించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు, కారులో ప్రయాణించేవారు విధిగా సీట్ బెల్టు ధరించి వాహనాలు నడపాలన్నారు. మండలంలో రెండు రోజులు పాటు ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఉంటుందన్నారు. తొలి రోజు అతివేగంతో వెళ్తున్న 35 వాహనాలను గుర్తించి అపరాధ రుసుం విధించామన్నారు. ఇంటర్‌సెక్టర్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్ కార్యక్రమాలపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి : సైన్స్ మాసోత్సవం భవిష్యత్ కార్యక్రమాలపై అవగాహన సదస్సులను నిర్వహించాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా సెక్రెటేరియట్ సమావేశం నిర్వహించారు. ఆదివారం స్థానిక యూనియన్ రోడ్ షాదీ మంజిల్‌లో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు ఎస్.కె.దస్తగిరి అహ్మద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెవివి వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ జి.సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కె.వి.శేషారెడ్డి అడ్వకేట్ పాల్గొని జెవివి సభ్యత్వం సైన్స్ మాసోత్సవం భవిష్యత్ కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం గ్లోబలైజేషన్ ఆల్టర్నేటివ్ ఎనర్జీ, జీవ పరిణామక్రమం, అంతరిక్షం అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. నియోజకవర్గంలో అన్ని ఉన్నత పాఠశాలలు జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీలలో విద్యార్థులకు సైన్సుపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో జెవివి నాయకులు డాక్టర్ ఎస్.కె.గౌస్ బాషా, 25 మంది జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ మోపూరు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆదివారం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌పై ప్రతిభా పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆ కళాశాల కరెస్పాండెంట్ శివకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఈ పోటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో మొదటి బహుమతి షేక్.పర్హాన్, ద్వితీయ బహుమతి ప్రత్యూష, తృతీయ బహుమతి లకీషా గెలుపొందారని తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులకు త్వరలో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విద్యార్థులలో ప్రతిభను గుర్తించడానికి టాలెంట్ టెస్ట్ రూపంలో విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీయవచ్చని ఆత్మకూరు ఎంపిపి గీత వాసులా చెన్న బొమ్మ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీమన్నారాయణ జూనియర్ కాలేజ్‌లో అపస్మా ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి ఎంపికవిజన్ టాలెంట్ టెస్ట్ శ్రీమన్నారాయణ కాలేజీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అపస్మా డివిజనల్ ప్రెసిడెంట్ జి.ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలోని మొత్తం 15 పాఠశాలల నుండి 55 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతిని ఉప్పలపాడు టిటిడి ఏంజిల్ హై స్కూల్ విద్యార్థి రవికుమార్ ప్రథమ బహుమతితో పాటు రూ. 2వేలు క్యాష్ ప్రైజ్ అందుకోగా ద్వితీయ బహుమతిని గాయత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆత్మకూరు విద్యార్థి ఎస్.డి ఇలియాజ్ బహుమతితోపాటు రూ. 1000 క్యాష్ ప్రైజ్ గెలుచుకున్నారు. ఆదిత్యతో తృతీయ బహుమతిని సంగం మండలంలోని విజన్ హై స్కూల్ విద్యార్థి టి.మతీష్ రూ. 500 క్యాష్ ప్రైజ్ అందుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ నాగేశ్వరరావు, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటమికి కృంగిపోకుండా ప్రయత్నం కొనసాగిస్తే విజయం తప్పక లభిస్తుందని విద్యార్థులకు సందేశమిచ్చారు. విశ్రాంత ఉపాధ్యాయులు వి.నారాయణరావు టెక్స్ట్ విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ ఇచ్చారు. కార్యక్రమానికి జిల్లా అపస్మా ప్రెసిడెంట్ ఎస్.రీడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ వి.రమణారెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈగా భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, డివిజన్ ట్రెజరర్ కె.కోటేశ్వర్ రెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్, టీచర్స్ పాల్గొన్నారు.

పోలీసుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీస్ వారు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని తల్లి, తండ్రి, గురువు తర్వాత స్థానం పోలీసులకే చెందుతుందని సీనియర్ సాఫ్ట్‌వేర్ యువ ఇంజనీర్ కొండ సతీష్‌నాయుడు పేర్కొన్నారు. ఆదివారం బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో కొండ సతీష్‌నాయుడు యువసేన తరఫున ఎస్ఐ చిన బలరామయ్యతో కలిసి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం కొండ సతీష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ప్రాంతంలో ఐదే గుడి ఉన్నట్లే పోలీస్ స్టేషన్ కూడా ఉంటాయని ప్రస్తుతం సమాజంలో మనుగడ పోలీస్ వ్యవస్థతో ముడిపడి ఉంటుందన్నారు. ప్రతి సమస్యకు పోలీస్ స్టేషన్‌లో పరిష్కార మార్గం దొరుకుతుందని అలాంటి వారితో స్నేహపూర్వకంగా మెలగటం అందరి బాధ్యత అన్నారు. అనంతరం నెల్లూరు ఆదిశంకర కాలేజీలో ఎస్ఐ వెంకటరమణ, గణేష్ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల 150మంది యువతీ, యువకులు, పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న యువతకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని కొండ సతీష్‌నాయుడు సందర్శించి శిబిరంలో పాల్గొంటున్న అభ్యర్థులకు అవసరమైన ఉచిత భోజన వసతి కల్పిస్తానని, అలాగే యువతను ఉద్యోగ బాటలో ముందుకు ప్రోత్సహిస్తున్న అధికారులు సురేంద్ర, వెంకటరమణను అభినందించారు. కార్యక్రమంలో భవాని ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ కట్టెవల్లి సింహాద్రి రావు, హెడ్‌కానిస్టేబుల్ రమణయ్య, గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, యువసేన సభ్యులు బాలశ్రీను, చిట్టి ప్రత్యూష్‌కుమార్ పాల్గొన్నారు.

ఆటల పోటీలు

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవా సంస్థ సభ్యులు, నెల్లూరు పట్టణంలో ఉంటున్న కె.శ్రీనివాసరావు - లలిత దంపతులు ఆదివారం సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న పేద పిల్లలకు సంస్థ అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. అనంతరం పిల్లలతో సరదాగా గడిపి వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర, కూచిపూడి శిక్షణా ట్రైనర్ జి.లిఖిత, ట్యూషన్ టీచర్ ఝాన్సీ, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈనాటి దాతలు కే శ్రీనివాసరావు - లలిత దంపతులు మాట్లాడుతూ వారి కుమారుడు జై సాయి రాం భావన్ వారికి దూరమై 8 సంవత్సరాలు గడిచినా ప్రతినెలా 29వ తేదీన పేదలకు అన్నదానంతో పాటు ఇతర సేవలు అందిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగానే సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశామన్నారు. ఉచితంగా ట్యూషన్లు, ఉచితంగా కూచిపూడి నృత్య శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. 18 మంది పిల్లలకు ఉచితంగా కూచిపూడి నృత్య శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న జి.లిఖితను ప్రత్యేకంగా అభినందించారు.

'మంచిమాట' కార్యక్రమం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మేధా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో తెలుగు భారతి సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం మంచిమాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈనాటి వక్త హాస్య బ్రహ్మ, బహుముఖ ప్రజ్ఞాశాలి, నటులు కవిశ్రీ అన్నపురెడ్డి వేంకటరెడ్డి పద్యం పాఠక నైవేద్యం అనే అంశంపై ఆయన మాట్లాడారు. ఎస్ వి.రమణయ్య, గోవిందరెడ్డి, రామిరెడ్డి, ఎస్.వి.చలమయ్య సోమవరపు సుబ్బరాయుడు, ఒమ్మిన సుబ్రమణ్యం, వెలిశెట్టి నారాయణ రావు, కె.వి.శేషారెడ్డి, తోట వెంకటసుబ్బయ్య, రామయ్య స్వామి, రాఘవేంద్ర రావు, కలిశెట్టి రవీంద్ర కుమార్, అపర్ణ, రమేష్, శ్రీనివాస రాజు, మల్లిఖార్జున, ఉద్యోగులు పాల్గొన్నారు.

కుష్టు రహిత సమాజ నిర్మాణానికి కృషి

ఎయిడ్స్ అండ్ లెప్రసీ నివారణాధికారి డాక్టర్ వెంకట ప్రసాద్

ప్రజాశక్తి-నెల్లూరు

గతంలో లెప్రసీ (కుష్టు) వ్యాధి అంటే ప్రజలు తీవ్ర భయాందోళనలకు లోనవుతుండేవారు. వైద్యశాస్త్రం వేగంగా అభివృద్ధి చెంది అనేక వ్యాధుల నియంత్రణకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లను ఆసుపత్రులల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వ్యాధి నిర్ధారణ అయిన తరువాత ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందజేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో కుష్టువ్యాధి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటుందో ఎయిడ్స్ అండ్ లెప్రసీ నివారణాధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ మాటల్లో ...

ఇంటర్వ్యూ

ప్రశ్న. లెప్రసీ వ్యాధి లక్షణాలు ఏమిటీ.. ఎలా వ్యాపిస్తుంది.. చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయా..?

జవాబు. శరీరంపై పోలిపోయిన, రాగి రంగులో మచ్చలు ఏర్పడినా.. ఆ మచ్చలపై స్పర్శ లేక నొప్పి లేకపోయినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. శరీరంలో ముఖ్యంగా పాదాలు, చేతులు, వేళ్ల తిమ్మెరలు పెడుతున్నా, చర్మం దళసరిగా మారిపోతున్నా.. ముఖ్యంగా ముఖం నూనె రాసినట్లు నిగనిగలాడుతూ కనిపిస్తే కుష్టు వ్యాధి లక్షణాలుగా భావించి వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి. లెప్రసీ వ్యాధి వల్ల శరీరం అంతా పుండ్లుతో నిండిపోతుంది. ఇది చర్మానికి, నాడీ వ్యవస్థకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధి. మ్యూకస్ పొరను ప్రభావితం చేస్తుంది. క్షయ కారకమైన మైక్రోబ్యాక్టీరియాకు చాలా దగ్గర సంబంధం ఉంటుంది. ఈ బ్యాక్టీరియా పేరు మైక్రో బ్యాక్టీరియం లెప్రేగా పిలుస్తారు. ముఖ్యంగా ఛాతీ, పొట్టపైన పొక్కులు లేవడం కనిపిస్తుంది. కుష్టు వ్యాధి ఇతర అంటువ్యాధుల వలే ఒక సూక్ష్మక్రిమి వల్ల వస్తుంది. 1873 సంవత్సరం హాన్‌సన్ అను నార్వే శాస్త్ర వేత్త ఈ వ్యాధికి కారణమైన జీవిని సూక్ష్మదర్శనిలో గుర్తించాడు. ఈ వ్యాధి వ్యాధిగ్రస్తుని నుండి గాలి ద్వారా, సన్నిహిత సంబంధాల ద్వారా ఇతరులకు సులువుగా వ్యాప్తి చెందుతుంది.

ప్రశ్న. ఈ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి, ఎన్ని రోజుల్లో లెప్రసీ వ్యాధి నయం అవుతుంది..?

జవాబు. ఎవరైనా కుష్టు వ్యాధి లక్షణాలను గుర్తించినా.. అనుమానం వచ్చినా వెంటనే సమీపంలోని కుష్టు వ్యాధి నిర్మూలనా కేంద్రానికి వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలి. వ్యాధి తీవ్రతను బట్టి 6 నెలల నుంచి 12 నెలల వరకు మందులు మింగాల్సి ఉంటుంది. ఈ వ్యాధికి గురైన వారు సమాచారాన్ని దాచడం వల్ల ప్రక్కవారికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎట్టి పరిస్థితుల్లో వైద్యుడి వద్దకు వెళ్లి పరీక్షలు చేసుకోవాలి. ఈ వ్యాధి నివారణకు బహుళ ఔషద (మల్టీ డ్రగ్) చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఈ చికిత్స ఎంతో నమ్మకమైనది. ఈ వ్యాధి ఏదశలో ఉన్నప్పటికీ ఈ మందులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అంగవైకల్యాన్ని జయించవచ్చు. కుష్టు వ్యాధి సోకిన వ్యక్తికి ఒకటి నుంచి ఐదు మచ్చలు ఉంటే వారిని పాసీ బ్యాసిల్లరీ(పీబీ)గా గుర్తిస్తారు. వారికి ఆరు నెలలు చికిత్స ఉంటుంది. కనీసం 9 నెలల్లో కోర్సును పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐదు మచ్చలు కంటే ఎక్కువ మచ్చలు ఉంటే వారిని మల్టీ బ్యాసిల్లరీ(ఎంబి)గా గుర్తిస్తారు. వారికి 12 నెలలు చికిత్స ఉంటుంది. కనీసం 15 నెలల్లో కోర్సును పూర్తి చేయాలి. బహుళ ఔషధ చికిత్సతో కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు. దాదాపు రూ.15 వేలు నుంచి రూ.20 వేలు వరకు ఖర్చయ్యే మందులను పూర్తిగా ఉచితంగా వ్యాధి గ్రస్తులకు అందిస్తారు. 6 నెలలు నుంచి 12 నెలల వరకు చికిత్స తీసుకుంటే కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుంది.

ప్రశ్న. 2021లో ఎంత మందికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.. ఎంతమందికి టి.బి ఉన్నట్లు నిర్ధారణ అయింది.. క్షయ వ్యాధితో బాదపడుతున్న వారికి ఎంత మందికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు..?

జవాబు. 2021లో జిల్లాలో 32,22,865 మంది జనాభా ఉంటే ప్రభుత్వం 38,122 మందికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. అయితే వైద్య ఆరోగ్యశాఖ, స్వచ్ఛంద సంస్థల సంయుక్త కృషితో 41,400 పరీక్షలు నిర్వహించాం. 5,597 మందికి టి.బి. లక్షణాలు ఉన్నటు నిర్ధారణ అయింది. జిల్లాలో క్షయ వ్యాధితో బాదపడుతున్న వారికి హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేయగా 4,690 మందికి లక్షణాలు ఉన్నట్లు గుర్తించాం. 2020 సంవత్సరంలో క్షయ వ్యాధి గ్రస్తులకు పూర్తి స్థాయిలో మందులు, ఒక క్రమపద్ధతిలో వాడటంతో 3,324 మంది టి.బి.ని జయించారని చెప్పడానికి ఎంతో ఆనందంగా ఉంది. 2021లో టిబి వ్యాధి గ్రస్తులు చక్కెర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోగా 4,435 మందికి మధుమేహ వ్యాధి నిర్ధారణ అయింది.

ప్రశ్న. జిల్లాలో ఎంత మంది మల్టీడ్రగ్ రెసిస్టెంట్ క్షయ వ్యాధిగ్రస్తులున్నారు. ఈ మందులు వాడటం వల్ల ఇప్పటి వరకు ఎంత మంది టి.బి.ని జయించారు..?

వాబు. జిల్లాలో 2019వ సంవత్సరంలో మల్టీడ్రగ్ రెసిస్టెంట్ మందులను వైద్యుల సలహాలు, సూచనల మేరకు 251 మంది తీసుకున్నారు. 199 మంది పూర్తి ఆరోగ్యవంతులుగా కోలుకున్నారు. 2021లో 205 మందికి మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ మందులు అవసరమని ప్రభుత్వం గుర్తించి బాధితుల పేర్లను రిజిస్టర్ చేసుకున్నారు. వీరందరికీ ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో మందులు పంపిణీ చేస్తున్నాం.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 67 రోడ్డు కోసం భూములను కోల్పోతున్న మండలంలోని లింగంగుంట, పాత దేవరయపల్లి, ఇనగల్లురు, వెంగంపల్లి, అమని చిరవెళ్ల, బొమ్మవరం గ్రామంలోని భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగల.పుల్లయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు అన్వర్ బాషా పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం అయా గ్రామాలకు వెళ్లి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంగల పుల్లయ్య మాట్లాడుతూ నేషనల్ హైవే 67కోసం రైతుల వద్ద నుండి అతి తక్కువ ధరకు భూములు తీసుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని రైతులకు 2013 భూ నిర్వాసిత చట్టం ప్రకారం బహిరంగ మార్కెట్‌లో భూమి విలువ ఎంత ఉందో రైతులకు అతకు రెట్టింపు కలిపి ఇవ్వాలని, అసైన్డ్ భూములు అయిన పట్ట భూములు అయిన ఒకే మార్కెట్ విలువ ఇవ్వాలని చట్టం చెబుతుందని దాని ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. రైతులకు తక్కువ నష్టపరిహారం ఇస్తుంటే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని రైతులతో కలిసి న్యాయమైన నష్ట పరి హారం వచ్చే వరకు పోరాటం చేస్తుందని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కలిగిరి : గ్రామపంచాయతీలోని తహశీలార్దుగా ఆఫీస్ ఎదురుగా ఉండే వాకా వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థికసాయం చేశారు. ఇటీవల ఆరోగ్యం బాగాలేక ఆయన మరణించినారు వాళ్ల కుటుంబానికి జెడ్పిటిసి సభ్యులు పాలూరు మాల్యాద్రిరెడ్డి ఆదేశాల మేరకు పాలూరు మాలకొండారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు, దుస్తులు, ఆర్థికసాయం చేశారు. కార్యక్రమానికి ఉప సర్పంచ్ పాలూరి కొండారెడ్డి పంచాయతీ స్థానిక వార్డు సభ్యులు ఆవులు ప్రభాకర్ రెడ్డి, పదో వార్డు ఇన్‌ఛార్జి పుల్లా రవి పాల్గొన్నారు.

నాక్ మెయిల్స్‌కు సహకరించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

నాక్ మెయిల్స్‌కు స్పందించాలని, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నాక్ అక్రిడిటేషన్ సాధించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆ యూనివర్సిటీ అభ్యాసక సహాయకేంద్రం కోఆర్డినేటర్ జి.శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఆత్మకూరు ఎస్.ఆర్.జె.డిగ్రీ కళాశాలలో యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కోఆర్డినేటర్ శ్రీకాంత్ మాట్లాడారు. విద్యార్థులకు నాక్ నుంచి మెయిల్స్ వస్తున్నాయని ఆ మెయిల్స్‌కు తక్షణం స్పందించాలని సూచించారు. 20 ప్రశ్నలతో కూడిన మెయిల్ వస్తుందని విద్యార్థులు కనీసం రెండు రోజులకు ఒకసారి మెయిల్స్ చూసుకోవాలన్నారు. నాక్ అక్రిడిటేషన్ అసెస్మెంటులో భాగంగా యూనివర్సిటీలో అందించే సేవలపై విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకునేందుకే నాక్ ప్రశ్నావళిని ఇ మెయిల్స్ ద్వారా పంపుతుందని, మెయిల్ అందుకున్న విద్యార్థులు ఆ ప్రశ్నలకు తగిన జవాబులు గుర్తించి తిరిగి పంపాలని సూచించారు. సులువుగా ఇంగ్లీషులో 20 ప్రశ్నలు ఉంటాయని ఆయా ప్రశ్నల కింద ఉన్న సమాధానల్లో ఒకదైనీపై క్లిక్ చేయాలన్నారు. అన్ని ప్రశ్నల సమాధానాలపై క్లిక్ చేశాక సబ్మిట్‌పై క్లిక్ చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అనుమానాలు ఉన్న అభ్యాసక సహాయ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. నాక్ నుంచి విడతల వారీగా విద్యార్థులకు మెయిల్స్ వస్తాయని క్రమం తప్పకుండా మెయిల్స్ చూస్తూ ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవీంద్ర, పుల్లయ్య, హజరత్, పెంచలయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కరవళ్ల వరదారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని నల్లపరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కరవళ్ల రవీంద్రారెడ్డి తన తాత పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా జనవరి 29న 200 మందికి పైగా పేదలకు దుప్పట్లు, నెలకు రూ.100 చొప్పున సంవత్సరానికి ఒకేసారి పింఛను అందజేశారు. అలాగే బట్టేపాడు, నల్లపురెడ్డి పల్లి గ్రామాలలో పాఠశాలలో చదువుకునే విద్యార్థులు విద్యలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం పట్టణంలోనే వెంకయ్యస్వామి ఆలయం ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు స్థానిక ఎస్ఐ శివశంకరరావు, సోమవరపు యానాది రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జెవివి కన్వీనర్ ఉపాధ్యాయుడు హరికృష్ణ , ఆంజనేయులు, విశ్రాంతి ఉపాధ్యాయుడు చెంచురత్నం, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

హంజాహుసేను కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హంజా హుసేని కలిసిన ఉదయగిరి వైసిపి నాయకులు ఆదివారం నెల్లూరులోని హంజాహుస్సేన్ స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మూర్తిజా హుస్సేన్ వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్చి ఎస్దాని మాట్లాడుతూ ఉదయగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయానికి ప్రతిఒక్కరూ చేయాలని ఆయన పిలుపునిచ్చారన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్‌డిసిసి డైరెక్టర్ ఖిల్జీ సలీం, ఉదయగిరి వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేనేతల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-సంగం

మాట్లాడుతున్న ఐద్వానాయకులు

సంగంలోని చేనేతల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివకుమారి, ఎస్‌కె.మస్తాన్‌బీ పేర్కొన్నారు. ఆదివారం సాయినగర్‌లో మహిళలతో జనరల్ బాడీ సమావేశం జరిపి ఐద్వా నూతన కమిటీని ఏన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి నగర్‌లో సుమారు 700 చేనేత కార్మిక కుటుంబాలు నివాసముం టున్నాయని తెలిపారు. అందరూ మగ్గాలపైన ఆధారపడి జీవిస్తున్నారు. రోజాంతా పనిచేస్తే రూ.500 కూడా రావాని ప్రభుత్వం నుండి చేనేత కార్మికులకు రావాల్సిన ఎటువంటి పథకాలు వారికి రావడం లేదని వారికి మగ్గం నేయడం తప్పా వేరే పని చేతకాదని తెలియజేశారు. వారికివచ్చే సామాజిక పింఛన్లను కూడా అనేకసాకులతో రద్దు చేశారని దోమలు, మంచినీటి సమస్య, డ్రెయినేజీ కాలువల్లో పూడికలు తీయడం లేదని అధికారులు స్పందించి వేంటనే పరిష్కారం చేయాలని కోరారు. రాబోయేరోజుల్లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కమిటీల ఆధ్వర్యంలో సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామని కమిటీకి అద్యక్షురాలిగా తొనేటి.విలాసిని, కార్యదర్శిగా గంగవరపు.సుజాతని ఏన్నుకున్నారు. కార్యక్రమంలో ఆదెమ్మ, లక్ష్మీ, మహిళలు పాల్గొన్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న సుబ్బానాయుడు

కావలి పట్టణం 39వ వార్డులో ఆదివారం తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ఆదివారం 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌ఛార్జ్‌తో కలిసి పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రజల కష్టాలు తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ దోపిడీ, చేతగానీ పరిపాలన, టిడిపి విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పాలనలో వైసిపి నేతలు ఇష్టం వచ్చినట్లు ప్రజల సొమ్మును దోచుకుని తింటున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా సక్రమంగానెరవేర్చలేదన్నారు. సంక్షేమం మాటున భారీ అవినీతి జరుగుతోందన్నారు. రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి, ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని గెలిపించుకోవాలని మాలేపాటి సుబ్బానాయుడు కోరారు. రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, మున్సిపల్ మాజీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పట్టణ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, పోతుగంటి శ్రీకాంత్, తోట కళ్యాణ్, బూసి రాజేష్, కె మనోజ్, ఖాదర్ అలీ, మహిళా నేతలు శ్రీలక్ష్మి, కుల్లురు అశ్విని, షేక్ మున్ని, జయంపు లీలావతి, లక్ష్మి, జూలీ అరుణ, షేక్ బిబిజన్, బూసి శేషమ్మ, నాగూర్, శివ, నలమోతు శ్రీనివాసులు తదితరులున్నారు.

ఎన్.ఎం.ఎం.ఎస్. నమూనా పరీక్ష

ప్రజాశక్తి-కావలి

8వ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు (ఎన్ . ఎం . ఎం . ఎస్) నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ కోసం ఆదివారం జరగబోయే పబ్లిక్ పరీక్షకు ఆదివారం నమూనా (మోడల్)పరీక్షను బి.వి.రత్నమ్మ ఫౌండేషన్ ఎంవిఎస్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో కావలి పట్టణ వెంగళరావు నగర్‌లోని విశ్వశాంతి పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశోదయ బాలుర పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.రెడ్డెప్ప విచ్చేసి పరీక్షను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక శక్తిని అభివృద్ధిని పరచడానికి (ఒ.ఎం.ఆర్) షీట్‌ను చక్కగా రాయుటకు పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులను సాధించడానికి ఇటువంటి నమూనా పరీక్షలు విద్యార్థులకు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిరంజీవి, కమలాకర్, కిషోర్, హ్యాపీ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీభాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సచివాలయానికి ముగ్గురు సారథులు

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న ఎం ఎల్ ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

మెరుగైన పరిపాలన అందించేందుకు ప్రతి సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లను ఏర్పాటు చేసి, ప్రతి వాలంటీర్‌కి 2 గృహ సారథులను ఏర్పాటు చేసి ప్రతి పథకం ప్రతిఒక్క లబ్ధిదారుడికి అందేలా తమ నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కావలి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలనకు నిదర్శనం దేశంలో కేంద్రం ఇచ్చే పోలీస్ శాఖకి గానీ ఇతర శాఖలకు గానీ పలు అవార్డులే నిదర్శనమన్నారు. ప్రతి సచివాలయానికి రూ.25 లక్షలు అందించి అభివృద్ధికి ఈ ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. గతంలో టిడిపి హయాంలో చేయలేక వెళ్లిపోయిన పలు అభివృద్ధి పనులు అయిన పెద్దపవని బ్రిడ్జ్, తుమ్మలపెంట రోడ్డు ఇలా చాలా ఉన్నాయన్నారు. అన్నింటిని తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. రైతు పొలంలో మట్టి తోలుకొని కనీసం రైతుకి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా రైతును వేదిస్తున్న వారు నీతిమంతులా అని ప్రశ్నించారు. రింగ్ మాస్టర్ బీద రవిచంద్ర, నారాయణలు అధికారులను వేధించిన తీరు, రవిచంద్ర అధికారులను బ్లాక్ మెయిల్ చేసిన తీరు గతంలో చూశామన్నారు. కార్యక్రమంలో నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్తా, పరుసు మాల్యాద్రి, గుర్రం వెంకటేశ్వర్లు, వార్డ్ ఇన్‌ఛార్జులు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో సిఐ తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి

జిల్లా ఎస్‌పి సిహెచ్ విజయరావు ఆదేశాల మేరకు ఉదయగిరి పోలీస్ సర్కిల్ పరిధిలోని ఉదయగిరి దుత్తలూరు వరికుంటపాడు పోలీస్ స్టేషన్లను సిఐ గిరిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదివారం సిఐ గిరిబాబు సర్కిల్ పరిధిలో విస్తృత తనిఖీలు చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క సిబ్బంది స్టేషన్ పరిధిలో నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఫిర్యాదుదారులపై మర్యాదపూర్వక వ్యవహరించి ఫ్రెండ్లీ వాతావరణాన్ని తీసుకురావాలన్నారు. రాత్రి వేళలో గస్తీలు పటిష్టం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

పాడి రైతులకు అండగా నిలవాలి

ప్రజాశక్తి-కొడవలూరు

పాడి రైతులకు పాల సొసైటీ పాలకవర్గం అండగా నిలవాలని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు సూచించారు. నార్తురాజుపాలెంలో విజయ డెయిరీ అనుబంధంగా నడుస్తున్న పాల సొసైటీకి నూతన అధ్యక్షుడిగా నైసా హరిశ్చంద్రా రెడ్డిని పాలకవర్గ సభ్యులు ఎన్నుకొన్నారు. నూతనంగా ఎంపికైన హరిశ్చంద్రారెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చలపతిరావు మాట్లాడారు. ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సహకారం ఉన్నందున సొసైటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. సొసైటీని లాభాల బాటలో నడిపినపుడే పాడి రైతులకు అండగా నిలవడం సాధ్యపడుతుందని సూచించారు. కార్యక్రమంలో విజయ డెయిరీ ప్రొక్యూర్ మెంట్ ఇన్‌ఫుడ్స్ మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, వైసిపి మండల సచివాలయ కమిటీ అధ్యక్షుడు కొండ శ్రీనివాసులు రెడ్డి, నాయకులు గంగపట్నం జనార్దన్ రెడ్డి, సిహెచ్ మధురెడ్డి, సొసైటీ పాలకవర్గ సభ్యులు శ్యామల, సుబ్బయ్య, జమాల్ పాల్గొన్నారు.

కొరవడిన ప్రయాణ సౌకర్యం..

- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

తమ బాధను తెలుపుతున్న విద్యార్థులు

మండల పరిధిలోని పెదిరెడ్డిపల్లి జెడ్‌పి హైస్కూల్లో 179 మంది కలిగిన విద్యార్థులు చదువుకుంటు న్నారు. ఈ స్కూల్లో పెద్దిరెడ్డిపల్లికి సంబంధించిన విద్యార్థులే కాక చుట్టూ గ్రామాల నుండి కూడా దాదాపుగా 50 మంది విద్యార్థులు రోజు ఈ స్కూల్‌కి వచ్చి చదువుకొని వెళ్తూ ఉంటారు. పెద్దిరెడ్డిపల్లికి సమీపాన ఉన్న సాతువారిపల్లి, ఆర్లపడియా, ధర్మవరం ఊర్ల నుండి దాదాపుగా 50 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఒక్కొక్కరు రూ.వెయ్యి చొప్పున రూ.37 వేలు జమచేసి ఉదయగిరి డిపో వారికి బస్సు సౌకర్యం కోసం ఇచ్చారు కానీ ఉదయాన 8:30కి రావాల్సిన బస్సు 7:15 గంటలకు స్కూలు దగ్గర దింపడం వల్ల బస్సు ఎక్కడ వెళ్లిపోతుందని పరగడుపున ఏమి తినకుండా బస్సు కోసం రోడ్డుపై ఎదురుచూస్తూ వాళ్లు స్కూలుకు చేరుతు న్నారు. సాయంత్రం పూట 5.30గంటల నుండి 6 గంటల వరకు ఊర్లకు వెళ్లడానికి ఎలాంటి బస్సు సౌకర్యం లేక ఈ బస్సు చుట్టుపక్కల గ్రామాల నుండి తిరిగి వచ్చినంత వరకు ఎదురుచూస్తూ చీకటి పడిన తర్వాత పిల్లలు ఇళ్లకు చేరుతున్నారని వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై స్కూలు హెడ్మాస్టర్ నారాయణను వివరణ కోరగా విద్యార్థులు పడుతున్న ఇబ్బంది గురించి ఉదయగిరి డిపో వారికి ఎన్నో విధాలుగా విన్నవించుకున్నామని కానీ వారు బస్సు సమయాపాలనలో మార్పులు చేయలేదని తెలిపారు. బస్సు సమయపాలన గురించి ఉదయగిరి డిపో మేనేజర్‌ను వివరణ కోరగా తమకు ఎలాంటి అమౌంట్ అందలేదని తాము ఎలాంటి అమౌంట్ తీసుకున్నట్లు తమ దగ్గర రుజువు లేవని తెలిపారు. అయితే డిపోలో పనిచేస్తున్న జయప్రకాష్ అనే వ్యక్తి పెదిరెడ్డిపల్లి స్కూల్ నుండి రూ.37 వేలు తనకు అందాయని అందుకు అనుగుణంగా బస్సు పాసులు చేసి ఇచ్చేశామని, బస్సు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో.. అది తమకు సంబంధం లేదని వారు తెలిపారు. ఈ మధ్యకాలంలో ఉదయం పూట ఆరు గంటలకే బస్సుకు బయల్దేరి రావాలన్న తాపత్రయంలో ఉదయం అల్పాహారం తీసుకోకుండా విద్యార్థులు రావడం వల్ల కొంతమంది విద్యార్థులు ప్లేడ్జ్ జరిగే సమయంలో నిరసించి సొమ్మసిల్లీ పడిపోయారని ఇదే విధంగా జరిగితే పిల్లలు చదువుపై ఏకాగ్రత దెబ్బతినె ప్రమాదం ఉందని వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ వారు స్పందించి విద్యార్థులకు ఇబ్బంది కలగ కుండా బస్సు సమయాన్ని మార్పుచేసి వారికి తగిన న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మృతిని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-కలిగిరి

మండలంలోని తూర్పు దూబగుంట గ్రామంలో రెండు రోజుల క్రితం బొట్ట మాల్యాద్రికి చెందిన ఐదు గేదెలు విద్యుత్ షాక్‌తో మృతి చెందాయన్న విషయం తెలుసుకున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సురేష్ గ్రామానికి వెళ్లి బాధితునికి ఆదివారం లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పనిముట్లు, ఇక్కట్లలో ఉన్న నిరుపేదలకు తనవంతు ఆర్థిక సహాయం చేయడానికి ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు అందించడానికి ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు కూడా తెలిపారు. కార్యక్రమంలో కాకర్ల వెంకటసుబ్బ నాయుడు గ్రామస్తులు పాల్గొన్నారు.